VILLA MARIE COLLEGE FOR WOMEN
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
AN ISO 9001:2015 CERTIFIED INSTITUTION
#6-3-1009, Raj Bhavan Road, Somajiguda Hyderabad-500082 edu@villamariecollege.ac.in www.villamariecollege.ac.in
LA MOSAIQUE GLOBALE
...symphony embracing change!
VILLA FESTA
2024-2025

Merry Christmas

1001

1001

1001

1001

1001

1001



DEGREE COLLEGE

LA MOS
...symphon
ILLA TA
2024

VILLA MARIE
COLLEGE

VILLA MARIE
COLLEGE

VILLA MARIE COLLEGE FOR WOMEN
(AFFILIATED TO OSMANIA UNIVERSITY)
AN ISO 9001:2015 CERTIFIED INSTITUTION

May this festiv
Christmas season b
all the success for

E GLOBALE
racing change!!
2025

VILLA MARIE

LA MOSAIQUE GLOBALE
...symphony embracing change

LA MOSAIQUE GLOBALE
...symphony embracing change!!

NRI
V5
NEWS

Dear Maadam
Merry Christmas
Happy New

సాక్షి

విల్లామేరీలో విల్లా ఫెస్టా..

డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

విల్లామేరీ మహిళా కాలేజీలో క్రిస్మస్ వేడుకలు అదరగొట్టారు. ఈ సంవత్సరం విల్లా ఫెస్టా 'ఈ విద్యా సంవత్సరంతో గతం నుంచి వర్తమానానికి మారుదాం' అనే థీమ్‌తో రోజు మొత్తం డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికల ప్రదర్శనలతో వేడుకలు నిర్వహించారు. అన్ని రకాల సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ తమ కళాశాలలో వేడుకలు వైభవంగా నిర్వహించడం తమ అనవాయితీ అని కళాశాల వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఫిలోమినా, సెక్రటరీ చిన్నమ్మ తెలిపారు.

– పంజాగుట్ట

22/12/2024 | Hyderabad (Hyderabad) | Page : 11
Source : https://epaper.sakshi.com/

నవతెలంగాణ

విల్లా మేరీ కాలేజీలో వైబ్రంట్‌గా విల్లా ఫెస్టా ఉత్సవ

నవతెలంగాణ – బంజారాహిల్స్

విల్లా మేరీ కాలేజ్లో వైబ్రంట్‌గా విల్లా ఫెస్టా ఉత్సవాలు ర్వహించారు. "లా మొజాయిక్ గ్లోబలే– సింఫనీ బ్రేసింగ్ చేంజ్" థీమ్‌తో నిర్వహించిన ఈ ఈవెంట్‌లో ్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాల వ్యవస్థాపక డైరెక్టర్ డా. ఫిలోమినా, సెక్రటరీ న్నమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ ఫ్ పీజీ కళాశాల ప్రొఫెసర్ బాల సుబ్రమణియన్, డిగ్రీ శాల ప్రిన్సిపాల్ రేవతి దేవి మాథుర్, జూనియర్ శాల ప్రిన్సిపాల్ విజయ నాగమణిలు వారి అభిప్రాయాలను వెల్లడించారు. హాజరైన వారందరిలో ఐక్యత ద్దేశ్య భావాన్ని పెంపొందించడంతో పాటు విల్లా ఫెస్టాలో ప్రపంచ స్థాయి ఆధునికతతో కూడిన శక్తివంతమైన నృత్య ప్రదర్శనల ద్వారా సజనాత్మకన ర్థులు ప్రదర్శించడం వారి ఔవునత్యానికి నిద తెలిపారు. ఈ ప్రదర్శనలు ఆధునికతను పురస చారిత్రక సంప్రదాయాలకు ప్రతీక సంస్ చెందుతున్న స్ఫూర్తిని మార్పును స్వీకరించే ర్యాన్ని ప్రతిబింబిస్తుందనీ విద్యా నైపుణ్యం, మైలురాళ్లతో సహా సంస్థ విజయాలు, దాని విల మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. పెరు పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వివిధ రంగాల ర్థులు రాణించడానికి ఈ ఉత్సవాలు దోహదం చే క్రిస్మస్ ఫెస్టివల్ సైతం పూర్తి అయ్యిందనీ వివరిం

ఈనాడు
epaper.eenadu.net

సోమాజిగూడలోని విల్లామేరీ కళాశాల వార్షికోత్సవం శనివారం సందడిగా జరిగింది. విద్యార్థినులు విభిన్న నృత్యాలతో ఆకట్టుకున్నారు. చివరగా క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు జననం నాటకాన్ని ప్రదర్శించి ఆధ్యాత్మికతను చాటారు.

– న్యూస్‌టుడే, సోమాజిగూడ

Date : 22/12/2024 EditionName : GREATER HYDERABAD PageNo : 05

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada

ఘనంగా విల్లా మేరీ కాలేజ్ ఫర్ ఉమెన్ వార్షికోత్సవం,ప్రీ క్రిస్మస్ వేడుకలు...

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): విద్యార్థులకు విద్యా నైపుణ్యం అందించడంతో పాటు పాఠ్యేతర అంశాలలో కూడా ఎన్నో గొప్ప మైలురాళ్లను అధిగమించి ఘనమైన విజయాలు సాధిస్తున్న విల్లా మేరీ కాలేజ్ ఫర్ ఉమెన్ తన వార్షికోత్సవం విల్లా ఫెస్టాను శనివారం రోజున వైబ్రంట్‌గా జరుపుకుంది."లా మొజాయిక్ గ్లోబలే– సింఫనీ ఎంబ్రేసింగ్ చేంజ్" యొక్క థీమ్‌తో కళాశాల కమ్యూనిటీని ఒకే వేదికపై కలిపి, యాజమాన్యం,విద్యార్థులు,అధ్యాపకులు అందరూ వార్షికోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక డైరెక్టర్ డా. ఫిలోమినా, సెక్రటరీ శ్రీమతి చిన్నమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ ఆఫ్ పీజీ కళాశాల ప్రొఫెసర్ బాల సుబ్రమణియన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రేవతి దేవి మాథుర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రార్థన,విల్లా గీతంతో ప్రారంభమై విద్యార్థులు ఆనాటి వేడుకల స్ఫూర్తిని జోడించి, వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. అందరిలో ఐక్యత, ఉద్దేశ్య భావాన్ని పెంపొందించడం కార్యక్రమం ముఖ్య లక్ష్యంగా నిలిచింది. విల్లా ఫెస్టా ఈ సంవత్సరం గతం నుండి వర్తమానానికి మారే థీమ్‌ను ప్రదర్శించింది, అర్థవంతమైన నృత్య ప్రదర్శనల ద్వారా సృజనాత్మకంగా జీవం పోసిన భావన కలిగించారు విద్యార్థులు. ఈ ప్రదర్శనలలో చారిత్రక సంప్రదాయాలను గౌరవం ఇస్తూ ఆధునికతకు పెద్ద పీట వేశారు. విల్లా యొక్క వార్షిక నివేదికను సమర్పించడం ద్వారా కార్యక్రమంలో ప్రత్యేకతను చాటుకున్నాయి విల్లా మేరీ డిగ్రీ, జూనియర్ కళాశాలలు. ఎన్నో ఏళ్లుగా విల్లా మేరీ సంస్థ విద్యార్థులలో చక్కటి విద్యను పెంపొందించడమే కాకుండా,వివిధ రంగాలలో కూడా రాణించే విధంగా వారిని సన్నద్ధం చేయడం వల్ల పెరుగుతున్న పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఇది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. వార్షికోత్సవ వేడుకలతో పాటు ప్రీ క్రిస్మస్ వేడుకలను కూడా విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.